విశాలాంధ్ర నంద్యాల
www.visalaandhra.com
కర్నూలు, శుక్రవారం 02, జనవరి 2026

మారేమడుగుల వాసికి అరుదైన గౌరవం

విశాలాంధ్ర-అవుకు: మండలంలోని మారుమూల గ్రామమైన మారేమడుగుల గ్రామానికి చెందిన వుల్లెమ్మ గారి జనార్ధన్ రెడ్డికి కేంద్ర సైనిక విభాగంలో అరుదైన గౌరవం దక్కింది. మారేమడుగుల గ్రామానికి చెందిన చిన్నపురెడ్డి, లక్ష్మీదేవిల కుమారుడు జనార్ధన్ రెడ్డి కేంద్ర సైనిక విభాగంలో పనిచేస్తూ సుబేదార్ మేజర్‌గా గురువారం పదోన్నతి లభించింది. జనార్ధన్ రెడ్డి 26 ఏళ్ల కిందట సైనిక విభాగంలో క్లర్క్‌గా చేరి బెంగళూరు, ధీమాపూర్, జలంధర్, మైసూర్, ఢిల్లీ, జమ్మూ, కాలింగ్ ఫాగ్, రాజస్థాన్, శ్రీనగర్ వంటి ప్రాంతాల్లో నాయక్ హవల్దార్ నాయక్ సుబేదార్ సుబేదార్ వంటి వివిధ హెదాల్లో దేశ సైనిక విభాగంలో విధులు నిర్వహించారు. 2010 నుండి 2014 వరకు జాతీయ భద్రతా దళంలో విధులు నిర్వహించారు. ప్రస్తుతము గుజరాత్లో విధులు నిర్వహిస్తున్న సమయంలో కేంద్రం నుండి సుబేదార్ మేజర్గా పదోన్నతి లభించింది. ఈ మేరకు కేంద్రం నుండి ఉత్తర్వులు రావడంతో జనవరి ఒకటో తేదీన ఐజి, డిఐజి, కల్నల్ స్థాయి అధికారులు పదవోన్నతి పొందారు. మారుమూల గ్రామ వాసకి పదవోన్నతి రావడంతో మిత్రులు, బంధువులు, పలువురు ప్రముఖులు అభినందించారు.

వ్యాధిగ్రస్తులకు పండ్ల పంపిణీ

విశాలాంధ్ర - ఆత్మకూరు టౌన్: నూతన 2026లో వ్యాధిగ్రస్తులు కమ్యూనిటీ హెల్త్ సెంటర్ నందు అవసరమైన రక్త, మూత్ర గల్ల పరీక్షల ను ఉచితంగా చేయించుకుని డాక్టర్ ఎ.రాయుడు పర్యవేక్షణలో ఉచిత మందులు తీసుకొని పౌష్టిక ఆహారాన్ని భుజించి ఆరోగ్యవంతులుగా ఉండాలని ఆత్మకూరు డివిజన్ రెవెన్యూ అధికారి నాగ జ్యోతి కమ్యూనిటీ హెల్త్ సెంటర్ నందు వ్యాధుగ్రస్తులకు ఆపిల్, ఆరెంజ్ పండ్లను అందజేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ ట్రీట్మెంట్ సూపర్వైజర్ కల్లూరి పెద్ద మస్తానయ్య, ఆర్డీవో సిసి జగదీష్, నర్సింగ్ ఆఫీసర్ గీతా లక్ష్మి, నరసమ్మ, ల్యాబ్ టెక్నీషియన్ రమేష్, హాస్పిటల్ సెక్యూరిటీ విజయ్ కుమార్ పాల్గొన్నారు.

జాతీయ రోడ్డు భద్రతా మాసం ప్రారంభం

విశాలాంధ్ర బ్యూరో - నంద్యాల: ప్రతి పౌరుడు ట్రాఫిక్ నిబంధనలను కచ్చితంగా పాటించడమే నిజమైన రోడ్డు భద్రత అని, ప్రజల సహకారం మరియు సమిష్టి కృషితోనే సురక్షిత రహదారులను సాధించవచ్చని జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి అన్నారు. గురువారం కలెక్టర్ క్యాంప్ కార్యాలయ ఆవరణలో నూతన సంవత్సర సందర్భంగా జాతీయ రోడ్డు భద్రతా మాసం 2026 ప్రారంభోత్సవ బ్యానర్ ను కలెక్టర్ ఆవిష్కరించారు. ఎస్పీ కార్యాలయంలో జిల్లా ఎస్పీ సునీల్ షోరాణ్ రోడ్డు భద్రత బ్యానర్‌ను విడుదల చేశారు. జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి మాట్లాడుతూ రహదారులపై జరుగుతున్న ప్రమాదాలు అనేక కుటుంబాలను తీవ్ర విషాదంలోకి నెట్టుతున్నాయని తెలిపారు. ఇది కేవలం గణాంకాల అంశం కాదని, సమాజంగా మనందరి బాధ్యతగా భావించి మార్పు తీసుకురావాల్సిన అవసరం ఉందన్నారు. 2024లో రాష్ట్రవ్యాప్తంగా వేలాది మంది రోడ్డు ప్రమాదాల్లో ప్రాణాలు కోల్పోయారని, యువత, ద్విచక్ర వాహనదారులు, పాదచారులు ఎక్కువగా ప్రభావి తమవుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో ఉప రవాణా అధికారి శివారెడ్డి ఆర్అండ్బి ఎస్ఈ శ్రీధర్ రెడ్డి తదితర అధికారులు పాల్గొన్నారు.

గురురాజ స్కూల్ డైరెక్టర్‌కు శుభాకాంక్షలు

విశాలాంధ్ర - ఆత్మకూరు టౌన్ : గురు రాఘవేంద్ర బ్యాంకింగ్ కోచింగ్ సెంటర్ అధినేత దస్తగిరి రెడ్డికి, గురు రాజ ఇంటర్నే షనల్ స్కూల్ డైరెక్టర్ షేక్షావలికి నూతన సంవత్సర శుభాకాంక్షలు జిల్లా బేస్ బాల్ అసోసియేషన్ ట్రెజరీ పుల్లయ్య తెలిపారు. నంద్యాల జిల్లా బేస్ బాల్ అసోసియేషన్ ట్రెజరీ పుల్లయ్య మాట్లాడుతూ నూతన పర్వదినం పురస్కరించుకొని జిల్లాలో వ్యాయామ విద్య ఉపాధ్యా యులకు, క్రీడాకారులకు, నిరుద్యోగులకు, విద్య,ఉపాధి, ఆరోగ్యం, ప్రతిష్టాత్మక సేవలందిస్తున్నటువంటి గురు రాఘవేంద్ర బ్యాంకింగ్ కోచింగ్ సెంటర్ అధినేత దస్తగిరి రెడ్డిని, గురు రాజా ఇంటర్నేషనల్ స్కూల్ డైరెక్టర్ షేక్షావలి రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి శాలువా పూలమాల జ్ఞాపికలు అందజేసి ఘనంగా సత్కరించి నూతన సంవ త్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో యోగ మాస్టర్ రమేష్, పీఈటీలు వెంకటేశ్వర్ రెడ్డి, సందీప్, శశి కుమార్, మునయ్య, తిరుపతి రెడ్డి, వెంకటరెడ్డి, తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

జిల్లా కార్యదర్శికి శుభాకాంక్షలు తెలిపిన ఏఐటీయూసీ, ఏఐకేఎస్ నాయకులు

విశాలాంధ్ర - కొలిమిగుండ్ల : మండల ఏఐటీయూసీ, ఏఐకేఎస్ నాయకులు డోన్ పట్టణానికి వెళ్లి జిల్లా సిపిఐ నాయకులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు గురువారం తెలిపారు. మండల ఆటో యూనియన్ అధ్యక్షులు చంటి, కార్యదర్శి కంబగిరి స్వామి, రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు ఎల్ఐసి పుల్లయ్య, మండల అధ్యక్షుడు రామ్మోహన్, చక్రధరి, నాగరాజు తదితరులు డోన్ పట్టణంలోని సిపిఐ కార్యాలయానికి వెళ్లి సిపిఐ జిల్లా కార్యదర్శి రంగనాయుడు, ఏఐటియుసి జిల్లా కార్యదర్శి సుంకయ్యలకు పూలమాలలు వేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. నూతన సంవత్సరంలో అన్ని శుభాలు జరగాలని, ఎర్రజెండ గ్రామ గ్రామాన రేపరెపలాడే విధంగా అందరూ కృషి చేయాలని కోరారు.

ప్రజా పోరాటాలు నిర్వహిస్తాం : కె. రామాంజనేయులు

విశాలాంధ్ర -డోన్ : కొత్త సంవత్సరంలో ప్రజా సమస్యలపై పోరాటాలు చేస్తామని సీపీఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు కె.రామాంజనేయులు స్పష్టం చేశారు. గురువారం సీపీఐ వంద సంవత్సరాల ముగింపు నూతన సంవత్సర వేడుకలను సీపీఐ కార్యాలయంలో జిల్లా కార్యదర్శి ఎస్. రంగనాయుడు తో కలిసి నిర్వహించారు. కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా కె.రామాంజనేయులు, ఎన్.రంగనాయుడులు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం మావోయిస్టులను చర్చల పేరుతో హతమార్చడం సరికాదన్నారు. లొంగిపోతాని చెప్పినప్పటికి అక్రమ అరెస్టులు చేసి భూటకపు ఎంకౌంటర్‌లు చేస్తున్నారన్నారు. పెద్దలకు అడవి సంపద దోచి పెట్టడం కోసమే నక్సల్స్‌ను అంతమొందిస్తురని మండిపడ్డారు. ఇక రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వానికి తానా అంటే తందానా అన్నట్టు వ్యవహారిస్తుందన్నారు. నిత్యం, విద్యార్థుల, యువత, ప్రజల పక్షాన ఉద్యమాలు నిరహిస్తున్న విశాఖ సీపీఐ నాయకులపై రౌడీ షీట్ కేసులు పెట్టడం సరికాదన్నారు. అక్రమ కేసులతో ఉద్యమాలను ఆపలేరన్నారు. అనంతరం డోన్ పట్టణంలోని సీపీఐ శాఖలు గ్రామీణ శాఖల నుంచి ఎద్దుపెంట, రామదుర్గం, మిద్దెపల్లి, తాదురు, చనుగొండ్ల, సీసాంగుంతల, తిమ్మాపురం నాయకులు సీపీఐ కార్యాలయానికి తరలి వచ్చారు. సీపీఐ, ప్రజా సంఘాల నాయకులు శుభాకాంక్షలు తెలియజేశారు. అలాగే ఎస్టీయు, కురువ సంఘం నాయకులు, అగ్రిగోల్డ్ అసోసియేషన్ నాయకులు, రైల్వే యూనియన్ నాయకులు మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కౌన్సిలర్ పి.సుంకయ్య, కె.రాధాకృష్ణ, మోటా రాముడు, మండల కార్యదర్శి నారాయణ, నాయకులు పులిశేఖర్, అబ్బాస్ రామ్మోహన్ తదితరులు పాల్గొన్నారు.

సొంత నిధులతో భీమా సౌకర్యం కల్పించిన సర్పంచ్

విశాలాంధ్ర - కొలిమిగుండ్ల: మండలంలోని మీర్జాపురం గ్రామ సర్పంచ్, జిల్లాల సర్పంచ్‌ల సంఘం అధ్యక్షుడు లాయర్ మహేశ్వర్ రెడ్డి సొంత నిధులతో గ్రామ ప్రజలకు పోస్టల్ బీమా సౌకర్యం కల్పించేందుకు శ్రీకారం చుట్టాడు. నూతన సంవత్సరం ఆరంభంలో గ్రామంలోని పేదలు, మధ్యతరగతి వర్గాల వారికీ పోస్టల్ బీమా పత్రాలను అందించి భరోసా కల్పించారు. గురువారం మండల కేంద్రంలోని తన నివాసంలో గ్రామస్తులకు భీమా పత్రాలను ఆయన అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోస్టల్ అధికారుల సహకారంతో గ్రామంలో 18 నుండి 65 లోపు ఉన్న వారందరికి ఒక్కొక్కరికి సంవత్సరానికి రూ.320లతో ఐదు లక్షల వ్యక్తిగతబీమా కల్పిస్తున్నామని, ప్రమాదవశాత్తు శ్వాసిత అంగవైకల్యంకి రూ.2 లక్షల, అనారోగ్య పరిస్థితులలో వైద్య ఖర్చులకు రూ.50 వేల బీమా ప్రయోజనాలు ఉన్నాయని తెలిపారు. దాదాపు గ్రామంలోని 200 మందికి బీమా సౌకర్యం కల్పిస్తున్నట్లు తెలిపారు. గ్రామంలో దాదాపు 15 మంది వివిధ అనారోగ్య పరిస్థితుల్లో చనిపోయారని, వారిలో యువకులు ఉన్నారని తెలిపారు. దీంతో గ్రామంలో పేదలు ఎవరు ఇబ్బంది పడకూడదన్న ఉద్దేశంతో అందరికీ పోస్టల్ బీమా సౌకర్యం కల్పిస్తున్నామని ఇందుకు దాదాపు రూ.70 వేల వరకు తన సొంత నిధులను వినియోగిస్తున్నానని తెలిపారు. మీర్జాపురం గ్రామం తర్వాత మిగిలిన గ్రామాలలో ఈ పథకాన్ని పేదలకు అందించేందుకు సిద్ధంగా ఉన్నానని తెలిపారు. పేదలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

నంద్యాలలో అంబరాన్నంటిన నూతన సంవత్సర వేడుకలు

విశాలాంధ్ర బ్యూరో - నంద్యాల : నంద్యాలలో నూతన సంవత్సర వేడుకలు అంబరాన్నంటాయి. రాష్ట్ర న్యాయ, మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్, మాజీ ఎమ్మెల్యేలు భూమా బ్రహ్మానందరెడ్డి, శిల్పా రవిచంద్ర కిషోర్ రెడ్డి, రాష్ట్ర మైనారిటీస్ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్, టీడీపీ మైనార్టీ సెల్ రాష్ట్ర అధ్యక్షులు మౌలానా షేక్ ముస్తాక్ అహ్మద్‌ల కార్యాలయాలు నాయకులు, కార్యకర్తలు, ప్రజలతో కిటకిటలాడాయి. తమ నాయకుడికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపేందుకు పళ్ళు, రక రకాల గిఫ్టులు, బోకేలు, పుస్తకాలు తదితర గిఫ్టులతో నూతన సంవత్సర వేడుకలు అంబరాన్నంటాయి. రాజ్ టాకీస్ కార్యాలయంలో మంత్రి ఫరూక్‌తో పాటు మంత్రి తనయులు, టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్, టిడిపి రాష్ట్ర నాయకులు ఫయాజ్ లకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. మైనారిటీస్ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్, టీడీపీ మైనార్టీ సెల్ రాష్ట్ర అధ్యక్షులు మౌలానా షేక్ ముస్తాక్ అహ్మద్ ను హలో రెడ్డి టిడిపి నాయకులు ముస్లిం మత పెద్దలు పెద్ద సంఖ్యలో పద్మా వతి నగర్‌లోని ఆయన కార్యాలయానికి తరలి వచ్చి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. మాజీ ఎమ్మెల్యేలు భూమా బ్రహ్మ నందరెడ్డికి టిడిపి నాయకులు, కార్యకర్తలు, శిల్పా రవిచంద్ర కిషోర్ రెడ్డికి వైసీపీ నాయ కులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో తరలి వచ్చి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా నాయకులు అందరికీ హృదయ పూర్వక నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుతూ నూతన సంవత్సరం ప్రతి ఒక్కరి జీవితాల్లో సుఖసంతోషాలు, ఆరోగ్యం, అభివృద్ధి, శాంతి సమృద్ధి తీసుకురావాలని ఆకాంక్షించారు.

2026లో నంద్యాల జిల్లా అభివృద్ధికి సమిష్టి కృషి

విశాలాంధ్ర బ్యూరో - నంద్యాల: ఆంగ్ల నూతన సంవత్సరం 2026 సందర్భంగా గురువారం జిల్లా కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో జిల్లా సర్వోన్నతాధికారి రాజకుమారి గణియాని జాయింట్ కలెక్టర్ కొల్లాబత్తుల కార్తీక్, జిల్లా రెవెన్యూ అధికారి రాము నాయక్, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు, రెవెన్యూ డివిజనల్ అధికారులు, తహశీల్దార్లు, వివిధ శాఖల జిల్లా అధికారులు మర్యాదపూర్వకంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి అధికారులందరినీ ఆప్యాయంగా పలకరిస్తూ తిరిగి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. గత సంవత్సరంలో జిల్లాలో అమలు చేసిన సంక్షేమ పథకాలు, అభివ ృద్ధి కార్యక్రమాల ఫలితాలను గుర్తు చేస్తూ, ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపడేలా అధికారులు కృషి చేయడం అభినందనీయమన్నారు. నూతన సంవత్సరం 2026లో నంద్యాల జిల్లాను అభివృద్ధి పథంలో మరింత ముందుకు తీసుకువెళ్లడమే ప్రభుత్వ లక్ష్యమని జిల్లా కలెక్టర్ తెలిపారు. ప్రజా సంక్షేమం, పారదర్శక పరిపాలన, సమర్థవంతమైన సేవల అందింపు దిశగా ప్రతి అధికారి బాధ్యతాయుతంగా పనిచేయాలని సూచించారు. ముఖ్యంగా పేదలు, బలహీన వర్గాలు, మహిళలు, వృద్ధులు, దివ్యాంగులకు ప్రభుత్వ పథకాల లబ్ధి నేరుగా అందేలా క్షేత్రస్థాయిలో పర్యవేక్షణ మరింత బలోపేతం చేయాలని ఆదేశించారు. రెవెన్యూ పరిపాలనలో ప్రజలకు ఇబ్బందులు లేకుండా సత్వర సేవలు అందించాలన్నారు. భూ సమస్యల పరిష్కారం, రీ-సర్వే ప్రక్రియ, భూ హక్కుల పరిరక్షణ, పింఛన్లు, గృహ నిర్మాణం, ఉపాధి కల్పన వంటి అంశాలలో అధికారులు సమన్వయంతో పని చేయాలని సూచించారు. గ్రామీణ అభివృద్ధి, పట్టణ సౌకర్యాల విస్తరణ, తాగునీరు, పారిశుధ్యం, విద్య, వైద్య రంగాల్లో గుణాత్మక మార్పులు తీసుకురావాలని కోరారు.

ఆళ్లగడ్డలో ఘనంగా నూతన సంవత్సర వేడుకలు

విశాలాంధ్ర - ఆళ్లగడ్డ : ఆళ్లగడ్డలో నూతన సంవత్సర వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. అధికారులు తమ పై అధికారులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని రాజకీయ ప్రముఖుల నివాసాలు గురువారం నాయకులు, అభిమానులతో, కార్యకర్తలతో కిటకిటలాడాయి. ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ నివాసంలో ఎమ్మెల్యే భూమా అఖిల ప్రియతో పాటు ఆమె సోదరుడు తాలూకా టిడిపి యువ నాయకులు భూమా జగత్ విఖ్యాత్ రెడ్డి లకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపేందుకు నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, అధికారులు, అనధికారులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. గంగుల నివాసంలో మాజీ శాసనమండలి విప్, కర్నూలు పార్లమెంటు నియోజకవర్గ పరిశీలకులు గంగుల ప్రభాకర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే గంగుల బ్రిజేంద్ర రెడ్డిలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపేందుకు పెద్ద సంఖ్యలో నాయకులు కార్యకర్తలు తరలివచ్చారు. జనసేన తాలూకా నాయకులు ఇరిగెల నివాసంలో జనసేన తాలూకా అధికార ప్రతినిధి ఇరిగెల సూర్యనారాయణ రెడ్డి, ఇరీగెల రామచంద్రా రెడ్డిలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపేందుకు నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో తరలి వచ్చారు. నియోజకవర్గంలోని వివిధ ప్రాంతాలకు చెందిన నాయకులు తమ అను చర గణంతో వచ్చి తమ నాయకులకు గజమాలలు వేసి ఆనందాన్ని చాటుకున్నారు. పూలదండలతో, బొకేలతో రావద్దని నాయకులు చెప్పినప్పటికీ అభిమా నులు మాత్రం వాటితోనే వచ్చి నాయకులకు వేసి తమ అభిమానాన్ని చాటుకున్నారు. కొందరు మాత్రం పుస్తకాలు, పెన్సిల్లు, పెన్నిళ్లతో వచ్చి నాయకులకు శుభాకాంక్షలు తెలిపారు.

గుడి నిర్మాణాలకు దాత విరాళం

విశాలాంధ్ర - వెలుగోడు: నూతన సంవత్సరం సందర్భంగా శ్రీ సేవాలాల్ మహారాజ్ మరియు మారెమ్మ గుడి నిర్మాణానికి వెలుగోడు మండల పరిషత్ ఉపాధ్యక్షుడు శంకర్ నాయక్ విరాళాలు ఇచ్చి తన దాత ృత్వాన్ని చాటుకున్నారు. ఆత్మకూరు మండలం కొత్త రామాపురం గ్రామం గుడి నిర్మాణానికి రూ. 5116లు, ఇందిరేశ్వరం గ్రామం గుడి నిర్మాణానికి రూ.5116లు చొప్పున, ఈ రెండు గ్రామా లకి తన వంతు సహాయంగా విరాళం అందజేశారు. ఈ రెండు గ్రామాలకు కలిపి రూ. 10232 విరాళం ఇవ్వగా గ్రామస్థులు కృతజ్ఞతలు తెలిపారు. కొత్త రామపురం గ్రామ పెద్దలు లక్ష్మా నాయక్, నాగ స్వామి నాయక్, దర్గా నాయక్, రవి నాయక్, చంద్ర నాయక్ తదితరులు పాల్గొన్నారు. ఇందిరేశ్వరం గ్రామ పెద్దమనుషులు ఈశ్వర్ నాయక్, నాగరాజు నాయక్, కె.మల్లికార్జున నాయక్, కె లింగస్వామి నాయక్, నరేష్ నాయక్, డి.రవి నాయక్, వెలుగోడు గ్రామవాసి రాము నాయక్, కె.బాలు నాయక్ తదితరులు పాల్గొనడం జరిగినది.

ప్రభుత్వ పథకాలు సద్వినియోగం చేసుకోవాలి

విశాలాంధ్ర - ప్యాపిలి : ఎరుకల కులస్తులు తమ పిల్లలను మంచి చదువులు చదివించాలని ప్రభుత్వం నుంచి వచ్చే పథకాలను సద్వినియోగం చేసుకోవాలని ఎరుకులు హక్కుల పోరాట సేవ సంఘం నాయకులు సి.గోపాల్, సుంకన్న, శేషాద్రి వెంకటేష్ అన్నారు. పట్టణంలో ఏకలవ్యుడు విగ్రహంకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఎరుకలు నాయకులు సమా వేశమయ్యారు. వారు మాట్లాడుతూ ఎరుకలు తమ పిల్లలను మంచి చదువులు చదివించి ఉన్నత స్థాయిల ఎదిగేందుకు తమ వంతు కృషి చేయాలని అంతే కాకుండా ప్రభుత్వం నుంచి వచ్చే ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని, ప్రభుత్వం ఇల్లులేని వారికి ఇంటి స్థలం, ఇంటి నిర్మాణం చేపట్టాలని వారన్నారు. ఎస్టీ కాలనీల యందు సిసి రోడ్లు, తాగునీటి సమస్యను పరిష్కరించాలని వారన్నారు. ఈ కార్యక్రమంలో ఎరుకల సంఘం నాయకులు పాల్గొన్నారు.

అనుమానాస్పద స్థితిలో యువకుడు మృతి

విశాలాంధ్ర - వెలుగోడు : మండలంలోని రేగడ గూడూరు గ్రామ సమీపంలో ఓ యువకుడు అనుమానాస్పద స్థితిలో మృతి చెందినట్లు ఎస్ఐ సురేష్ గురువారం తెలిపారు. మృతుని తల్లి ఇచ్చిన ఫిర్యాదు మేరకు.. జూపాడుబంగ్లా మండలం 80 బన్నూరుకు చెందిన రాజేంద్ర ప్రసాద్ కుమారుడు అర్షపోగు అకోక రత్నం (21) నందికొట్కూరులోని ఓ ఐటీఐ కళాశాలలో ద్వితీయ సంవత్సరం చదువుతున్నాడు. నూతన సంవత్సరం సందర్భంగా తన అమ్మమ్మ ఊరైన గడివేముల మండలంలోని పెసరవాయి గ్రామానికి బయలుదేరిన ఆ యువకుడు బుధవారం ఉదయం 10 గంటలకు ద్విచక్ర వాహనంపై చేరుకున్నాడు. రాత్రి 8 గంటల సమయంలో ఇంటి నుండి బయటకు వెళ్లిన అతను రేగడ గూడూరు, అలగనూరు గ్రామాల మధ్య ఉన్న రోడ్డు పక్కన మృతి చెంది ఉన్నట్లు గమనించారు. అనుమానాస్పద కేసుగా నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

ఉత్సాహంగా నూతన సంవత్సర వేడుకలు

విశాలాంధ్ర - కొలిమిగుండ్ల : 2026 నూతన సంవత్సర వేడుకలను ప్రజలు ఉత్సాహభరితంగా, వైభవంగా జరుపుకున్నారు. యువత అర్ధరాత్రి కేక్ కట్ చేసి సంబరాలలో మునిగిపోయారు. కేక్ కట్ చేసి స్నేహితులు ఒకరినొకరు శుభాకాంక్షలు తెలుపుతూ నూతన సంవత్సరానికి స్వాగతం చెప్పారు. పాత సంవత్సరానికి గుడ్ బై చెప్పి కొత్త ఆశలతో కొత్త సంవత్సరంలోకి అడుగు పెట్టారు. ఆయా గ్రామాల్లోని నాయకులకు ప్రజలు యువత శుభాకాంక్షలు తెలిపి తమ అభిమానాన్ని చాటుకున్నారు. మండల కేంద్రంలోని టిడిపి, వైసీపీ కార్యాలయాలలో నేతలు అందుబాటులో లేకపోవడంతో సందడి లేక వెలవెలబోయాయి. మండలంలోని చింతలాయిపల్లి గ్రామంలో ఇరు పార్టీ నాయకులు అందుబాటులో ఉండడంతో కార్యకర్తలు ప్రజల శుభాకాంక్షలు సందడి నెలకొంది. కొలిమిగుండ్ల సొసైటీ చైర్మన్ అంబటి వివేకానంద రెడ్డి, అంబటి జయలక్ష్మి రెడ్డి లకు నాయకులు అధికారులు పుష్ప గుచ్చాలతో తరలివచ్చి శుభాకాంక్షలు తెలిపారు. వైసీపీ మండల కన్వీనర్ అంబటి గురివి రెడ్డి, చంద్రమోహన్ రెడ్డి, నీలం సంజీవ్ కుమార్ రెడ్డి తదితరులకు పార్టీ నాయకులు ప్రజలు శుభాకాంక్షలు తెలిపారు. పెట్నికోట గ్రామంలోని తెలుగు యువత మండల అధ్యక్షులు గొంగటి హుసేన్ రెడ్డికి గ్రామ ప్రజలు, యువత భారీగా తరలివచ్చి పూలమాలలతో కేక్ కట్ చేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. మండల కేంద్రంలోని జిల్లా సర్పంచ్ల సంఘం అధ్యక్షుడు లాయర్ మహేశ్వర్ రెడ్డి కి మీర్జాపురం, కొలిమిగుండ్ల గ్రామ ప్రజలు శుభాకాంక్షలు తెలిపారు. అనంతపురం జిల్లా తాడిపత్రి పట్టణంలో నివాసముంటున్న టిడిపి మండల కన్వీనర్ మూలె రామేశ్వర్ రెడ్డికి మండలంలోని ఆయా గ్రామాల ప్రజలు యువత, నాయకులు భారీగా వెళ్లి శుభాకాంక్షలు తెలిపారు. అవుకు మండలం రామాపురం లో ఉంటున్న టిడిపి సీనియర్ నాయకులు ఐ వి పక్కిరా రెడ్డి కి అయా గ్రామాలలోని నాయకులు ప్రజలు తరలివెళ్లి శుభాకాంక్షలు తెలిపారు.

నూతన సంవత్సర వేడుకల్లో చురుగ్గా పాల్గొన్న యువత

విశాలాంధ్ర-అవుకు: నూతన సంవత్సర వేడుకల్లో యువత ఉత్సా హంగా అర్ధరాత్రి వరకు సంబరాలలో పాల్గొని, మునిగిపోయారు. అనంతరము బాణ సంచా కాలుస్తూ, కేకులను కట్ చేస్తూ, నృత్యాలు చేస్తూ ఒకరినొకరు శుభా కాంక్షలు తెలుపుకుంటూ పాత సంవత్సరానికి వీడ్కోలు పలికి, కొత్త సంవత్సరానికి స్వాగతం పలికారు. మండలంలోని తెలుగుదేశం సీనియర్ నాయకులు ఐవి పక్కిర రెడ్డి, టీడీపీ మండల అధ్యక్షుడు ఉగ్రసేనారెడ్డి, రాష్ట్ర కార్యదర్శి చల్లా విజయభాస్కర్ రెడ్డి, గూడాల సోదరులు ప్రతాపరెడ్డి, మురళీధర్ రెడ్డి, మోట్ల రామిరెడ్డికి శుభాకాంక్షలు తెలిపేందుకు అభిమానులు, టీడీపీ నాయకులు, కార్యకర్తలు బారులు తీరారు. అవుకు సబ్‌రిజిస్టర్ కార్యాలయంలో సబ్ రిజిస్టర్ నీలమ్మకు డాక్యుమెంట్ రైటర్లు, స్టాంపు వెండర్లు, కార్యాలయ సిబ్బంది నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుతూ కేక్‌ను కట్ చేశారు.

గౌరు దంపతులను కలిసిన నందికొట్కూరు వాసులు

విశాలాంధ్ర - నందికొట్కూరు: నూతన సంవత్సరం సందర్భంగా పాణ్యం ఎమ్మెల్యే నంద్యాల జిల్లా పార్లమెంటరీ అధ్యక్షురాలు గౌరు చరిత వెంకట రెడ్డినికి టిడిపి జిల్లా యువ నాయకులు గౌరు జనార్దన్ రెడ్డిని గురువారం నందికొట్కూరు పట్టణం, ఏబీయం కాలనీకి చెందిన సీనియర్ టీడీపీ నాయకులు గోవిందు, నిమ్మకాయల మోహన్, నాయకులు కాటేపోగు నాగసురేష్, అడివప్పా, రత్నాకర్, గుండెపోగు ప్రకాష్, కాటేపోగు రాజులు పుష్పగుచ్చాలు అందజేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

ఎస్టీయూ డైరీ, క్యాలెండర్ ఆవిష్కరణ

విశాలాంధ్ర - చాగలమర్రి: మండల కేంద్రంలోని ఎంఆర్‌సీ కార్యాలయం వద్ద ఎంఈఓలు అనురాధ, న్యాంతుల్లాలు ఎస్టీయూ డైరీ, జంత్రీ, స్టిక్కర్ క్యాలెండర్, కాన్సెప్ట్ క్యాలెండర్‌లను గురువారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్వాతంత్ర్య ఉద్యమంలో ఉదవించిన మొట్టమొదటి ఉపాధ్యాయ సంఘంగా పలు ఉద్యమాలు, పోరాటాలకు సారథ్యం వహించి ఎన్నో ఫలితాలను సాధించడంలో పెద్ద పాత్ర పోషించడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్టియు రాష్ట్ర ఉపాధ్యక్షుడు శివశంకర్,మండల శాఖ అధ్యక్షులుగా గురు చంద్రుడు, ప్రధాన కార్యదర్శి మస్తాన్ బాష, ఆర్థిక కార్యదర్శి మాబుహుసేన్, ఎస్టీయూ నాయకులు నరసింహుడు, అంబటి రాజశేఖర్ రెడ్డి, శేషాద్రి, శ్రీనివాసులు, సురేషప్ప, ఎంఆర్సి కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

మరిన్ని వార్తలు E-PAPERలో

ఘనంగా 2026 ఆంగ్ల నూతన సంవత్సర వేడుకలు

విశాలాంధ్ర బ్యూరో - కర్నూలు: 2026 ఆంగ్ల నూతన సంవత్సర వేడుకులు ప్రజలు ఘనంగా నిర్వహించుకున్నారు. నూతన సంవత్సరం సందర్భంగా ప్రజా ప్రతినిధులు, పార్టీ కార్యాలయాలు, ప్రభుత్వ కార్యాల యాల్లో నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుతూ పూలమాలు, మొక్కలు, బోకెలు ఇచ్చుకుంటూ వేడుకలు నిర్వహించుకున్నారు. కలెక్టర్ డాక్టర్ ఎ.సిరి క్యాంప్ కార్యాల యంలో ఉదయం నుండి మధ్యాహ్నం వరకు అధికా రులు, పార్టీ నాయకులు సంవత్సర శుభాకాంక్షలు తెలియ చేసేందుకు వచ్చిన అదికారులతో కిటకిటలాడింది. పెద్ద ఎత్తున తరలి వచ్చి శుభాకాంక్షలు తెలియచేశారు. టీడీపీ కార్యాలయంలో పార్టీ జిల్లా అద్యక్షురాలు గుడిసె క్రిష్ణమ్మకు పార్టీ కార్యాకర్తలు శుభాకాంక్షలు తెలిపారు. కర్నూలు ఎంపీ బస్తీపాడు నారారాజు కార్యాలయం కార్యాకర్తలు, అధికారు లతో పోటెత్తింది. పెద్దఎత్తున తరలి వచ్చిన నాయకులు, కురువ సంఘం నాయకులు, అధికారులు ఎంపీకి పూల బొకె, మొక్కలు ఇచ్చిన శుభాకాంక్షలు తెలిపారు. సీపీఐ కార్యాలయంలో సీపీఐ సీనియర్ నాయకులు కె.జగ న్నాథం, మనోహర్ మాణిక్యం, జిల్లా సహాయకార్యదర్శులు ఎస్ మునెప్ప, ఎన్.లెనిన్‌బాబు, నగర కార్యదర్శి పి.రామ కృష్ణా రెడ్డిలు నూతన సంవత్సరం సందర్భంగా కేక్ కట్‌చేసి శుభాకాంక్షలు తెలియచేసుకున్నారు. వైసీపీ నేతలు జిల్లా అద్యక్షులు ఎస్వీ మోహన్‌రెడ్డి, మహిళా నాయకురాలు ఎస్వీ విజయమనోహరిని కలసి శుభాకాంక్షలు తెలిపారు. సీపీఎం నాయకులు మాజీ ఎమ్మెల్యే గఫూర్‌కు పూలమాలలు వేసి శుభాంక్షలు తెలియచేస్తూ నూతన సంవత్సర వేడుకలు నిర్వహించుకున్నారు. కాంగ్రెస్‌పార్టీ కార్యాలయంలో పార్టీ నగర అధ్యక్షులు జిలానీ బాష, జిల్లా యూత్ కాంగ్రెస్ చైర్మెన్ మహేంద్ర నాయుడు, దమోదరం రాదాకృష్ణ, కరూర్ సతీష్, బతుకన్న, బజారన్న కేక్‌కట్ చేసి శుభాకాంక్షలు తెలియచేసుకున్నారు. ఎస్పీ కార్యాలయంలో అధికారులు డీఐజీ కోయ ప్రవీణ్, ఎస్పీ విక్రాంత్ పాటిల్, ఏఎస్పీ హుసేన్ పీరాను కలసి శుభాకాంక్షలతో వేడుకలు జరుపుకున్నారు.

ఆదోని జిల్లా కోసం వినూత్న పోరాటం

విశాలాంధ్ర -ఆలూరు : ఆదోని జిల్లా ఏర్పాటు చేయాలనే డిమాండ్‌తో కొనసాగుతున్న ఉద్యమం రోజురోజుకీ మరింత ఉత్సాహాన్ని సంతరించుకుంటోంది. ఈ క్రమంలో వినూత్న రీతిలో నిర్వహిస్తున్న రిలే నిరాహార దీక్షల్లో పలువురు ప్రజాప్రతినిధులు, సామాజిక సంఘాల నాయకులు, వివిధ వర్గాల ప్రజలు పాల్గొని తమ మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా దీక్షలో పాల్గొన్న జెఏసి నాయకులు భూపేష్, పూలు రామాంజనేయులు, సామాజిక కార్యకర్త కమలాకర్ నాయుడు మాట్లాడుతూ ఆదోని జిల్లా ఏర్పాటు జరిగితే పశ్చిమ ప్రాంత అభివృద్ధి వేగవంతమవుతుందని అభిప్రాయపడ్డారు. ఇప్పటివరకు జిల్లా కేంద్రానికి దూరంగా ఉండటం వల్ల ఈ ప్రాంతం అనేక విధాలుగా నష్టపోయిందని, ప్రభుత్వ సంక్షేమ పథకాలు, అభివ ృద్ధి కార్యక్రమాలు పూర్తిస్థాయిలో అందని పరిస్థితి నెలకొనిందని పేర్కొన్నారు. అదేవిధంగా జేఏసీ నాయకులు మాట్లాడుతూ ఆదోని జిల్లా ఏర్పడితే ఐదు నియోజకవర్గాలు నేరుగా అభివ ృద్ధి బాట పడతాయని స్పష్టం చేశారు. ఈ నియోజకవర్గాలు రాష్ట్ర సరిహద్దుల్లో ఉండటంతో గతంలో సరైన ప్రాధాన్యం దక్కలేదని, ఫలితంగా మౌలిక సదుపాయాల లోపంతో ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. ఆదోని జిల్లా ఏర్పాటు జరిగితే విద్య, వైద్యం, ఉపాధి అవకాశాలు మెరుగవుతాయని, ప్రభుత్వ కార్యాలయాలు సమీపంలో ఉండటం వల్ల ప్రజల సమస్యలు త్వరితగతిన పరిష్కారమవుతాయని జేఏసీ నాయకులు అన్నారు. ముఖ్యంగా విద్యాసంస్థలు, ఆసుపత్రులు, రవాణా సౌకర్యాలు, పరిశ్రమల అభివృద్ధితో ఈ ప్రాంతం సమగ్రంగా అభివ ృద్ధి చెందుతుందని వారు విశ్వాసం వ్యక్తం చేశారు. ప్రభుత్వం తక్షణమే ప్రజల ఆకాంక్షను గౌరవించి ఆదోని జిల్లాను ఏర్పాటు చేయాలని, అప్పటి వరకు తమ ఉద్యమాన్ని మరింత ఉధ ృతం చేస్తామని నాయకులు స్పష్టం చేశారు. రిలే నిరాహార దీక్షలకు ప్రజల నుంచి పెరుగుతున్న మద్దతు ఈ ఉద్యమానికి బలాన్ని చేకూరుస్తోందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎల్లప్ప, కత్తి రామాంజనేయులు, తుమ్మల బీడు లక్ష్మన్న, చంద్రకాంత్ రెడ్డి, బంగారం రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

నేడు డయల్ యువర్ కమిషనర్ కార్యక్రమం

విశాలాంధ్ర - కర్నూలు సిటీ: కర్నూలు నగర పరిధిలో ప్రజల సమస్యలను నేరుగా విని పరిష్కరించేందుకు శుక్రవారం డయల్ యువర్ కమిషనర్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు కమిషనర్ పి.విశ్వనాథ్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. శుక్రవారం ఉదయం 09:00 గంటల నుండి 10:00 గంటల వరకు కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని, నగర ప్రజలు తమ కాలనీల్లో స్థానిక సమస్యలను ఫోన్ ద్వారా నేరుగా తెలియజేయవచ్చని సూచించారు. తాగునీటి సమస్యలు, వీధి దీపాల మరమ్మతులు, రహదారుల మరమ్మతులు, పారిశుద్ధ్య సమస్యలు, ఇతర మౌలిక సదుపాయాలకు సంబంధించిన సమస్యలను సత్వరమే పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. ఫోన్ నెంబర్ 08518 - 221847కు కాల్ చేసి తమ సమస్యలకు పరిష్కారం పొందవచ్చని, ప్రజలు ఈ అవకాశం సద్వినియోగం చేసుకోవాలని కమిషనర్ కోరారు.

జిల్లా అభివృద్ధికి కష్టపడి పని చేద్దాం

విశాలాంధ్ర బ్యూరో - కర్నూలు : 2026 నూతన సంవత్సరంలో కర్నూలు జిల్లా అభివృద్ధికి మన మందరం సమిష్టిగా కష్టపడి పని చేద్దామని జిల్లా కలెక్టర్ డా.ఎ.సిరి అధికారులకు పిలుపునిచ్చారు. ఆంగ్ల నూతన సంవత్సర సందర్భాంగా పురస్కరించుకొ గురువారం కలెక్టర్ క్యాంప్ కార్యాలయంలో జాయింట్ కలెక్టర్ నూరుల్ ఖమర్, డిఆర్‌ఓ సి.వెంకట నారాయణమ్మ, జిల్లా అధికారులు, ఇతర సిబ్బంది జిల్లా కలెక్టర్‌ను మర్యాదపూర్వకంగా కలిసి పూల మొక్కలు అందజేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ అధికారులతో మాట్లాడుతూ జిల్లాను ప్రగతి పథంలో నడిపేందుకు జిల్లా అధికారులంతా కష్టపడి పని చేయాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. రాష్ట్ర ప్రభుత్వ ఆశయాల కనుగుణంగా నూతన సంవత్సరంలో జిల్లా అభివృద్ధికి, సమిష్టిగా నూతనోత్తేజంతో పనిచేద్దామని కలెక్టర్ అన్నారు. జాయింట్ కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో జేసీ నూరుల్ ఖమర్‌ను జిల్లా అధికారులు, రెవెన్యూ శాఖ అధికారులు, సిబ్బంది కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

ఘనంగా నూతన సంవత్సర వేడుకలు

విశాలాంధ్ర-పత్తికొండ: రెవెన్యూ సబ్ డివిజన్ కేంద్రమైన పత్తికొండలో 2026 నూతన సంవత్సర వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు. స్థానిక చదువుల రామయ్య భవనంలో సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పి.రామచంద్రయ్య, మాజీ జిల్లా కార్యదర్శి పి.భీమ లింగప్ప, టీడీపీ కార్యాలయంలో ఎమ్మెల్యే కేఈ.శ్యాంబాబు, మాజీ ఎమ్మెల్యే స్వగృహంలో శ్రీదేవికి, మాజీ మంత్రి ఎస్వి సుబ్బారెడ్డి స్వగృహంలో మాజీ ఎంపీపీ నాగరత్నమ్మ, కేడీసీసీ బ్యాంక్ మాజీ వైస్ చైర్మన్ ఎస్.రామచంద్రా రెడ్డి, ప్రమోద్ కుమార్ రెడ్డి స్వగృహంలో పార్టీ కార్యకర్తలు, సానుభూతిపరులు, శ్రేయోభిలాషులు పండ్లు, పూలమాలలతో ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు నబి రసూల్, డి.రాజా సాహెబ్, మండల కార్యదర్శి యు.కారుమంచి, పట్టణ కార్యదర్శి రామాంజనేయులు, జిల్లా సంత సభ్యులు గురుదాస్, కారన్న, సురేంద్ర కుమార్, కృష్ణయ్య, పెద్ద ఈరన్న, గిడ్డయ్య గౌడ్, నెట్టికంటయ్య, ప్రజా సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

కార్మికుల అభ్యున్నతికి అత్యంత ప్రాధాన్యత

విశాలాంధ్ర -కర్నూలు సిటీ : నగరపాలక సంస్థలో పనిచేస్తున్న కార్మికుల అభ్యున్నతికి అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నట్లు నగరపాలక సంస్థ కమిషనర్ పి.విశ్వనాథ్ తెలిపారు. గురువారం నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని తన నివాస కార్యాలయంలో కార్మికులకు మిఠాయి బాక్సులు అందజేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. అంతకన్నా ముందు కమిషనర్ తన సతీమణి పి.చంద్రకళతో కలిసి కార్మికులకు అల్పాహారం వడ్డించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ప్రజారోగ్యం, ప్రాథమిక మానవ అవసరాలను సమర్థవంతంగా తీర్చడంలో కార్మికుల పాత్ర అమూల్యమైనదని పేర్కొన్నారు. అందుకే వారి సంక్షేమానికి నగరపాలక సంస్థ ఎప్పుడూ వెనకాడలేదన్నారు. కార్మికులకు వేతనాలు, కిట్లు వంటి సదుపాయాలు సకాలంలో అందేలా ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నామని తెలిపారు. నూతన సంవత్సర వేడుకలను కార్మికులతో కలిసి జరుపుకోవడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. భవిష్యత్తులో కూడా కార్మికుల అభ్యున్నతికి చట్టపరిధిలో సాధ్యమైన అన్ని సౌకర్యాలు ఎటువంటి జాప్యం లేకుండా కల్పించేందుకు కృషి చేస్తామని భరోసా ఇచ్చారు. అదేవిధంగా తహశీల్దార్ రవికుమార్, అదనపు కమిషనర్ ఆర్.జి.వి.కృష్ణ, డిప్యూటీ కమిషనర్ సతీష్ కుమార్ రెడ్డి, మేనేజర్ ఎన్.చిన్నరాముడు, కార్యదర్శి నాగరాజు, డిసిపి వెంకటరమణ, ప్రజారోగ్య అధికారి డాక్టర్ నాగశివ ప్రసాద్, ఇంచార్జి ఎస్.ఈ. శేషసాయి, అకౌంట్స్ ఆఫీసర్ మురళి, ఎగ్జామినర్ సుబ్రహ్మణ్యం, ఆర్‌ఓలు జునైద్, ఇశ్రాయేలు, డిప్యూటీ తహశీల్దార్ ధనుంజయ, సూపరింటెండెంట్లు సుబ్బన్న, రామకృష్ణ, మంజూర్ బాష, వివిధ శాఖల అధికారులు, కార్పొరేటర్లు కమిషనర్‌కి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

జిల్లా జడ్జీ, డీఐజీలను కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన : ఎస్పీ

విశాలాంధ్ర బ్యూరో - కర్నూలు: జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఎస్పీ స్థాయి నుండి డీఐజీగా గురువారం పదోన్నతి స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా జడ్జి కబర్థిని, కర్నూలు రేంజ్ డిఐజి కోయ ప్రవీణ్‌లను డిఐజి విక్రాంత్ పాటిల్ మర్యాదపూర్వకంగా కలిసి పూల మొక్కలను అందజేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. డీఐజీగా పదోన్నతి స్వీకరించిన విక్రాంత్ పాటిల్‌కి జిల్లా జడ్జి, కర్నూల్ రేంజ్ డిఐజి అభినందనలు తెలిపారు. అనంతరం జిల్లా పోలీసు కార్యాలయంలో విక్రాంత్ పాటిల్‌ని అడిషనల్ ఎస్పీలు, డీఎస్పీలు, సిఐలు, ఆర్‌ఐలు, ఎస్సైలు, ఆర్‌ఎస్‌ఐలు, డిపిఓ మినిస్టిరియల్ సిబ్బంది, ఇతర శాఖల సిబ్బంది కలసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ముందుగా ఎస్పీ క్యాంపు కార్యాలయంలో డిఐజి విక్రాంత్ పాటిల్, కర్నూలు ఏపీఎస్పీ 2వ బెటాలియన్ కమాండెట్ దీపికా పాటిల్ ఐపిఎస్ కలిసి కుటుంబ సమేతంగా కేక్ కట్‌చేసి స్పెషల్ బ్రాంచ్ సిబ్బందికి, క్యాంపు కార్యాలయంలోని సిబ్బందికి నూతన సంవత్సరం శుభాకాంక్షలు తెలిపారు.

ప్రజలు సుఖశాంతులతో ఉండాలి

విశాలాంధ్ర - కర్నూలు : 2026 నూతన సంవత్సరం వేడుకల్లో భాగంగా హైకోర్టు అడ్వకేట్ షేక్షావలి శ్రీ శివశక్తి ఫౌండేషన్ ప్రెసిడెంట్ డాక్టర్ ఇ.నరసింహగౌడ్ శాలుక కప్పి సన్మాణం చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా డాక్టర్ నరసింహ గౌడ్ మాట్లాడుతూ నూతన సంవత్సరం ప్రజలు అందరూ ఆయురారోగ్యాలతో సుఖశాంతులతో ఆనందంగా ఉండాలని ఆశిస్తున్నట్లు తెలిపారు. ప్రజలు దురలవాట్లకు దూరంగా ఉండాలని, ప్రతి ఒక్కరు హెల్మెట్ తప్పని పెట్టుకొని వాహనాలను నడపాలన్నారు. హెల్మెట్ వలన శీతాకాలం కనుక వారిని చలి నుండి ఉపశమనంతోపాటు ప్రమాదాల నుండి భయపడ వచ్చన్నారు.

ఈ నెల 18న ఖమ్మంలో భారీ బహిరంగ సభ

విశాలాంధ్ర - ఆస్పరి : భారత కమ్యూనిస్టు పార్టీ వందేళ్ల చరిత్రాత్మక శతజయంతి ఉత్సవాల సందర్భంగా ఈ నెల 18వ తేదీన తెలంగాణ రాష్ట్రం ఖమ్మం పట్టణంలో నిర్వహించనున్న భారీ బహిరంగ సభను జయప్రదం చేయాలని ఏపీ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు నాగేంద్రయ్య, సిపిఐ మండల కార్యదర్శి విరూపాక్షి పిలుపునిచ్చారు. గురువారం మండల పరిధిలోనే యాటకల్లు గ్రామంలో సిపిఐ జెండాను ఏపీ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు నాగేంద్రయ్య ఎగురవేశారు. ఈ సందర్భంగా నాగేంద్రయ్య, విరూపాక్షి మాట్లాడుతూ 1925 డిసెంబర్ 26న సీపీఐ కాన్పూర్‌లో ఆవిర్భవించిందని, 2025 డిసెంబర్ 26 నాటికి 101 సంవత్సరాలు పూర్తి చేసుకుని శతజయంతి ఉత్సవాలు జరుపుకుంటోందని తెలిపారు. నాటి నుండి నేటి వరకు దేశ సమైక్యత, సమగ్రత, ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం సిపిఐ అగ్రభాగంలో నిలిచి పోరాటాలు చేస్తోందన్నారు. దేశ స్వాతంత్ర్య ఉద్యమంలో బ్రిటిష్ సామ్రాజ్యవాద పాలకుల నిర్బంధాలు, నిషేధాలు, అరెస్టులు, జైళ్లు, తుపాకీ తూటాలు, ఉరికంబాలను లెక్కచేయకుండా సిపిఐ నాయకులు, కార్యకర్తలు పోరాడారని గుర్తు చేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం సిపిఐ గ్రామ కార్యదర్శి వీరాచారి అధ్యక్షతన జరిగింది. సిపిఐ నాయకులు రాజశేఖర్, ఆంజనేయులు, రాముడు, సుధాకర్, ఈరన్న, వీరేష్, సురేంద్ర, ఏఐవైఎఫ్ నాయకులు చంద్రశేఖర్, రామాంజినీ తదితరులు పాల్గొన్నారు.

అంబరాన్నంటిన నూతన సంవత్సర వేడుకలు

విశాలాంధ్ర - నందవరం : నూతన 2026 సంవత్సర వేడుకలు అంబరాన్ని అంటాయి. టీడీపీ, వైసీపీ నాయకులకు పూలమాలలు, బొకేలతో ఘనంగా సన్మానిస్తూ వేడు కలకు స్వాగతం పలికారు. మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ మాధవరావు దేశాయ్, జెడ్పీ వైస్ చైర్మన్ పుష్పావతి, రైస్ మిల్ అసోసియేషన్ అధ్యక్షులు నారాయణ రెడ్డి, బిజెపి యువ నాయకులు గురురాజ్ దేశాయ్, పూలచింత సర్పంచ్ బండే గురుస్వామి, మాజీ జెడ్పిటిసి ఈరన్న గౌడ్, సొసైటీ చైర్మన్ గోపాల్, మాజీ డైరెక్టర్ వెంకట రామిరెడ్డి, టిడిపి మండల అధ్యక్షులు కాసిం వలి, వైసిపి కన్వీనర్లు శివారెడ్డి గౌడ్, టిడిపి యువ నాయకులు భార్గవ్ లకు నాయకులు కార్యకర్తలు ఘనంగా సమర్పించారు. నాయకులు మాట్లాడుతూ నూతన సంవత్స రాన్ని ఎంతో సంతోషంగా జరుపుకోవాలని, రాబోయే రోజుల్లో ప్రతి ఒక్కరూ ఆయురారోగ్యాలతో జీవించాలని కోరుతున్నామని తెలిపారు.

మిల్క్ డైరీ ప్రొప్రైటర్ భీమన్నను సన్మానించిన డైరీ యూత్

విశాలాంధ్ర - నందవరం: నందవరం మిల్క్ డైరీ ప్రొప్రైటర్ భీమన్నకు డైరీ యూత్ సభ్యులు ఘనంగా సన్మానించారు. గురువారం నూతన సంవత్సర వేడుక సందర్భంగా పూలమాలలు, శాలువతో ఆయనను సన్మానించి, అనంతరం కేకు కట్ చేసారు. ఈ సందర్భంగా డైరీ యూత్ సభ్యులు మాట్లాడుతూ మంచి మనసున్న వ్యక్తి ప్రొప్రైటర్ భీమన్న అని, సంవత్సరాలుగా ఆయన స్థాపించిన డైరీ ద్వారా చాలా కుటుంబాలు ఉపాధిని పొందుతున్నామన్నారు. చాలా మంది నిరుద్యోగులకు ఉపాధి కల్పిస్తూ ఆర్థిక భరోసా ఇచ్చారని, విధి నిర్వహణ సమయంలో మేము ప్రమాదాలకు గురై నష్టాలు సంభవించిన సమయాలలో మీకు నేనున్నాంటు ఆనందంగా నష్టాన్ని భరిస్తూ పలకరించే వ్యక్తి అని అన్నారు. ఆయన జీవితాంతం ఆయురారోగ్యాలతో ఉండాలని కోరారు. బీమన్న మాట్లాడుతూ గత 18 సంవత్సరాల క్రితం గ్రామంలో మిల్క్ డైరీ ప్రారంభించామని, యువత సహాయంతో తమ డైరీ సంవత్సరాలుగా విజయవంతంగా కొనసాగుతుందన్నారు. తక్కువ ధరలకు పాల ఉత్పత్తులను అందిస్తూ ప్రజల ఆదరణ పొందామన్నారు. యువత సహాయం, ప్రజల ఆదరణతో రాబోయే కాలంలో కూడా డైరీని విజయవంతంగా నిర్వహిస్తూ యువతకు ఉపాధి అవకాశాలు కల్పిస్తామని భరోసా ఇచ్చారు.

ఆర్టీఐ క్యాలెండర్‌ను ఆవిష్కరణ ఎస్సై

విశాలాంధ్ర - నందవరం: ఎస్సై తిమ్మారెడ్డి సమాచార హక్కు కార్యకర్తల సంఘం ఆధ్వర్యంలో 2026క్యాలెండర్‌ను ఆర్టిఐ కర దీపికను గురువారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ సమాచార హక్కు చట్టం 2005 ద్వారా వివిధ శాఖల్లోని అవినీతిని వెలికి తీసేందుకు ఉపయోగపడుతుందని, సమాచార చట్టాన్ని ప్రతి ఒక్కరు సమాచార హక్కుపై అవగాహనా పెంచుకోవాలన్నారు. సమాచారక చట్టంపై ఏ అధికారి నిర్లక్ష్యం చేయకూడదని, అందుకు చట్టంలోని ప్రతి అంశాన్ని అధికారి క్షుణ్ణంగా తెలుసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్టిఏ సంఘం కార్యకర్తలు ఎం.వీరాంజనేయులు, మంగళి రాజగోపాల్, షేక్షావలి, రాజ్ కుమార్ బలరాం, రమేష్, తదితరులు పాల్గొన్నారు.

కొత్త సంవత్సరాన్ని ఘనంగా స్వాగతించిన ప్రజలు

విశాలాంధ్ర - హొళగుంద: జనవరి 1, 2026 వా కొత్త సంవత్సరాన్ని ప్రజలు మధ్య రాత్రి 12 గంటలకు స్థానిక బస్టాండులో భారీగా టపాకులు పేల్చుతూ, కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేసి ఘనంగా స్వాగతించారు. ఉదయం ఆయా దేవాలయాలకు వెళ్లి పూజలు నిర్వహించి పూజారులతో తీర్థ ప్రసాదాలను తీసుకున్నారు భక్తులతో ఆలయాలు కిటకిటలాడాయి. క్రైస్తవ సోదరులు చర్చిల్లో ప్రత్యేక ప్రార్థనలు చేశారు. కూటమి నాయకులు ఆలూరుకు తరలి వెళ్లి ఆలూరు నియోజకవర్గం టిడిపి ఇన్చార్జ్ వైకుంఠం జ్యోతి, రాష్ట్ర టిడిపి ఆర్గనైజింగ్ కార్యదర్శి వైకుంఠం ప్రసాద్కు పూలహారాలు వేసి శాలువా కప్పి స్వీట్లు తినిపించి కొత్త సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. గుంటకల్ ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం, వారి సోదరులకు టిడిపి నాయకులు, జయరాం అభిమానులు కొత్త సంవత్సరం శుభాకాంక్షలు తెలిపారు. బిజెపి నాయకుడు గుమ్మనూరు నారాయణ, గుమ్మనూరు కమలమ్మకు బిజెపి కార్యకర్తలు నాయకులు శాలువా కప్పి పూల హారాలు వేసి కొత్త సంవత్సరం అభినందనలు తెలిపారు. ఆలూరు ఎమ్మెల్యే బి.విరుపాక్షి హైదరాబాద్ ఆస్పత్రిలో ఉన్నా కూడా వైకాపా నాయకులు, పార్టీ శ్రేణులు ఫోన్ ద్వారా నూతన సంవత్సరం అభినందనలు తెలిపారు. ఆయా పార్టీల మండల కన్వీనర్లు పార్టీ నాయకులకు, కార్యకర్తలకు నూతన సంవత్సరం శుభాకాంక్షలు తెలిపారు. కేకుల కొనుగోలుతో బేకరీలు కొనుగోలుదారులతో కిటకిటలాడాయి. చిన్నారులు మేము సైతం అంటూ తమ స్నేహితులకు చాక్లెట్లు, స్వీట్లు పంచి, గ్రీటింగ్ కార్డులను ఇచ్చి నూతన సంవత్సరం వేడుకలను ఘనంగా నిర్వహించారు. ప్రభుత్వ కార్యాలయాలు అధికారులు తమ ఉన్నతాధికారులకు నూతన సంవత్సరం అభినందనలు తెలిపారు.

నూతన సంవత్సరం సందర్భంగా క్యాలెండర్ ఆవిష్కరణ

విశాలాంధ్ర -ఆలూరు : మండల కేంద్రంలో నూతన సంవత్సరాన్ని పురస్క రించుకొని శ్రీశ్రీశ్రీ మారెమ్మ కూరగాయల మార్కెట్ ఆధ్వర్యంలో క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథు లుగా ఆలూరు టీడీపీ ఇంచార్జ్ వైకుంఠం జ్యోతి, టీడీపీ రాష్ట్ర కార్య నిర్వాహక కార్యదర్శి వైకుంఠం ప్రసాద్ హాజరై క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వైకుంఠం జ్యోతి మాట్లాడుతూ, ఆస్పరి ప్రాంతం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలంటే వ్యాపారులు, ప్రజలు ఐక్యంగా ముందుకు సాగాలన్నారు. మార్కెట్ ఆధ్వర్యంలో ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమని తెలిపారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ప్రజలకు మరింత మెరుగైన పాలన అందించడమే లక్ష్యంగా పని చేస్తుందని అన్నారు. వైకుంఠం ప్రసాద్ మాట్లాడుతూ, స్థానిక వ్యాపారులు, రైతులకు ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలను పూర్తిస్థాయిలో అందేలా పార్టీ నాయకులు కృషి చేస్తారని తెలిపారు. ఆస్పరి కూరగాయల మార్కెట్ అభివ ృద్ధికి అవసరమైన అన్ని విధాలా సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఆస్పరి మాజీ సర్పంచ్ రామలింగప్ప యాదవ్, మాజీ టీడీపీ ఎస్సీ సెల్ జిల్లా కార్యదర్శి సంజప్ప, మాజీ ఉప సర్పంచ్ ఆంజనేయ, టీడీపీ యువ నాయకులు రంగనాథ్ యాదవ్, మాజీ గ్రామ కమిటీ అధ్యక్షులు ఈశ్వర్, తెలుగు యువత ఉరుకుందు, మంగళి రవి తదితరులు పాల్గొన్నారు. వారు నూతన సంవత్సరం సందర్భంగా ప్రజలకు శుభాకాంక్షలు తెలియజేస్తూ, ఆస్పరి గ్రామం అన్ని రంగాల్లో ముందుకు సాగాలని ఆకాంక్షించారు.

నేటి నుండి 8 తేదీ వరకు పాస్ పుస్తకాల పంపిణీ

విశాలాంధ్ర - సి.బెళగల్: రెండో తేదీ, శుక్రవారం నుండి ఎనిమిదో తేదీ వరకు ప్రభుత్వము రైతులకు పాస్ పుస్తకాల పంపిణీ కార్యక్రమం చేపట్టడం జరుగుతుందని ఆ గ్రామాలు పోలకల్, గుండ్రేవుల, బురాన్ దొడ్డి, పలుకుదొడ్డి, ఎం.సోమాపురం గ్రామాలలో పంపిణీ చేయడం జరుగుతుంది కావున ప్రజా ప్రతినిధులు కార్యకర్తలు రైతులు వారి గ్రామాలలోని సంబంధిత సచివాలయం వద్దకు వచ్చి ఈ పాసు బుక్కుల పంపిణీ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని తహసీల్దార్ వెంకటలక్ష్మి తెలిపారు.

వైసీపీ నాయకుల సమక్షంలో వేడుకలు

విశాలాంధ్ర - ఆదోని రూరల్: మండలంలోని ఆరేకల్ గ్రామానికి చెందిన వైసీపీ సీనియర్ నాయకులు ఆరేకల్ నాగరాజ్, హనుమేష్, నాగన్న పలువురు నేతలు కలిసి గురువారం మాజీ ఎమ్మెల్యే నివాసంలో మాజీ ఎమ్మెల్యే సాయి ప్రసాద్ రెడ్డికి పూలమాలలతో ఘనంగా సన్మానం చేసి ఆంగ్ల నూతన సంవత్సర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఎమ్మెల్సీ డాక్టర్ మధుసూదన్ నివాసంలో ఎమ్మెల్సీ డాక్టర్ మధు సూదన్‌కు పూలమాలలు వేసి ఆంగ్ల నూతన సంవత్సర దినోత్సవ ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపారు. ఆరేకల్ గ్రామ సీనియర్ నాయకులు మీడియాతో మాట్లాడుతూ గడిచిన కాలనీ స్మరించుకుంటూ ఈ ఏడాది ప్రతి కుటుంబంలో సుఖ సంతోషాలను తీసుకువస్తూ చేసే ప్రతి కార్యక్రమం విజయవంతం కలిగే విధంగా భగవంతుడు ప్రసాదించాలని ఆకాంక్షించారు.

నూతన సంవత్సర వేడుకల్లో టీడీపీ నేతలు

విశాలాంధ్ర - గూడూరు: మండలం, పట్టణ వ్యాప్తంగా నూతన సంవత్సర వేడుకలను టిడిపి నేతలు ఘనంగా జరుపుకున్నారు. గురు వారం పట్టణ టిడిపి అధ్యక్షులు, మాజీ పట్టణ వైస్ చైర్మన్ కె.రామాంజనేయులు ఆధ్వర్యంలో టీడీపీ నేతలు కర్నూలులోని ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరి నివాసానికి బయలుదేరి, ఆయనకు శాలువా కప్పి పూలమాలతో సత్కరించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. సింగిల్ విండో చైర్మన్ బి.దానమన్న, టిడిపి కౌన్సిలర్లు కోడుమూరు శేషావలి, బుడ్డంగిల్, ఎల్ల నాగయ్య, పట్టణ వాల్మీకి చైర్మన్ పుట్టపాశం బాబు, టిడిపి నేతలు తదితరులు పాల్గొన్నారు.

ఆదికృష్ణమ్మకు గజమాలతో సన్మానం

విశాలాంధ్ర - ఆదోని రూరల్: ఆంగ్ల నూతన సంవత్సర వేడుకలను పురస్కరించుకొని టిడిపి కర్నూలు జిల్లా అధ్యక్షురాలు గుడిసె ఆదికృష్ణమ్మ నివాసంలో తెలుగు తమ్ముల్ల సమక్షంలో సంబరాలు మిన్నంటాయి. టిడిపి సీనియర్ నాయకులు, మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ సూరం భాస్కర్ రెడ్డి,రాష్ట్ర హౌసింగ్ కార్పొరేషన్ సభ్యుడు అరేకల్ రామకృష్ణ పలువురు టిడిపి నేతలు గుడిసె ఆది కృష్ణమ్మ నివాసం వద్దకు చేరుకుని కేకులు కట్ చేస్తూ గజమాలతో ఆమెను సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. టిడిపి జిల్లా అధ్యక్షురాలు గుడిసె ఆది కృష్ణమ్మ మీడియతో మాట్లాడుతూ ప్రజలు సుఖ సంతోషాలతో వర్ధిల్లాలని నూతన సంవత్సరం అందరికీ మంచి తీసుకురావాని కోరారు. కార్యక్రమంలో ఎమ్మిగనూరు, ఆలూరు, పత్తికొండ, ఆదోని, మంత్రాలయం నియోజకవర్గాల టీడీపీ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

లక్ష్యాల సాధన సంవత్సరంగా నిలవాలి

విశాలాంధ్ర - కర్నూలు ఎడ్యుకేషన్ : 2026 సంవత్సరం ప్రతి ఒక్కరి జీవితంలో లక్ష్యాల సాధన సంవత్సరంగా మిగలాలని క్లస్టర్ యూనివర్సిటీ ఇంచార్జ్ వీసీ ఆచార్య వి.వెంకట బసవరావు ఆకాంక్షించారు. కర్నూలు క్లస్టర్ యూనివర్సిటీ నూతన సంవత్సర వేడుకలు సిల్వర్ జూబ్లీ ప్రభుత్వ కళాశాల ఆడిటోరియంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి క్లస్టర్ యూని వర్సిటీ రిజిస్ట్రార్ డాక్టర్ జి.శ్రీనివాస్ అధ్యక్షత వహించారు. ముఖ్య అతిథిగా విచ్చేసిన వీసీ ఆచార్య వి.వెంకట బాసవరావు కేక్ కట్ చేయడం ద్వారా వేడుకలను ప్రారంభించారు. వీసీ మాట్లాడుతూ యూనివర్సిటీ అభివృద్ధికి సంబంధిం చిన భవిష్యత్తు వ్యూహాలను, 12బీ ప్రణాళికలను వివరించారు. అనుభవజ్ఞులైన అధ్యాపకులు ఉండడం వలన భవిష్యత్తులో క్లస్టర్ యూని వర్సిటీలో ఉండడం వలన భవిష్యత్తులో ఒక ఉన్నత విద్యాలయంగా వెలుగొందుతుందని ఆశాభవాన్ని వ్యక్తం చేశారు. విశ్వవిద్యాలయ ఉన్నతి కోసం సిబ్బంది అందరూ ఐకమత్యంతో చేస్తున్న కృషిని అభినందించారు. అకడమిక్ ప్రమాణాలను పెంచడం ద్వారా క్లస్టర్ యూనివర్సిటీని అగ్ర స్థానంలో నిలపాలని పిలుపునిచ్చారు. క్లస్టర్ యూనివర్సిటీ రిజిస్ట్రార్, సిల్వర్ జూబ్లీ ప్రభుత్వ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జి.శ్రీనివాస్ మాట్లా డుతూ మూడు అనుబంధ కళాశాలల ప్రిన్సిపాళ్లు, ఫ్యాకల్టీ సభ్యులకు, బోధనేతర సిబ్బందికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. యూనివర్సిటీ విజన్‌ను సాకారం చేయడంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని కోరారు. ప్రతి ఒక్కరూ వ్యవస్థకు లోబడి పని చేయాలని అన్నారు. గవర్నమెంట్ కాలేజ్ ప్రిన్సిపల్ డాక్టర్ ఎం. ఇందిరా శాంతి, కె.వి.ఆర్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కె.వెంకట రెడ్డి, డీన్లు డాక్టర్ నాగరాజ్ శెట్టి, డాక్టర్ అక్తర్ బాను, డాక్టర్ మహమ్మద్ వాహిజ్, ఓఎస్డి డాక్టర్ ఎస్ఎం బాష, డా.వింధ్యా వాసినిలు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో క్లస్టర్ యూనివర్సిటీ మూడు కళాశాలల అధ్యాపకులు పాల్గొన్నారు.

మరిన్ని వార్తలు E-PAPERలో

విశాలాంధ్ర కర్నూలు/నంద్యాల
www.visalaandra.com
కర్నూలు, శుక్రవారం 02, జనవరి 2026

ఘనంగా 2026 ఆంగ్ల నూతన సంవత్సర వేడుకలు

విశాలాంధ్ర బ్యూరో - కర్నూలు: 2026 ఆంగ్ల నూతన సంవత్సర వేడుకులు ప్రజలు ఘనంగా నిర్వహించుకున్నారు. నూతన సంవత్సరం సందర్భంగా ప్రజా ప్రతినిధులు, పార్టీ కార్యాలయాలు, ప్రభుత్వ కార్యాల యాల్లో నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుతూ పూలమాలు, మొక్కలు, బోకెలు ఇచ్చుకుంటూ వేడుకలు నిర్వహించుకున్నారు. కలెక్టర్ డాక్టర్ ఎ.సిరి క్యాంప్ కార్యాల యంలో ఉదయం నుండి మద్యాహ్నం వరకు అధికా రులు, పార్టీ నాయకులు సంవత్సర శుభాకాంక్షలు తెలియ చేసేందుకు వచ్చిన అదికారులతో కిటకిటలాడింది. పెద్ద ఎత్తున తరలి వచ్చి శుభాకాంక్షలు తెలియచేశారు. టీడీపీ కార్యాలయంలో పార్టీ జిల్లా అద్యక్షురాలు గుడిసె క్రిష్ణమ్మకు పార్టీ కార్యాకర్తలు శుభాకాంక్షలు తెలిపారు. కర్నూలు ఎంపీ బస్తీపాడు నారారాజు కార్యాలయం కార్యాకర్తలు, అధికారు లతో పోటెత్తింది. పెద్దఎత్తున తరలి వచ్చిన నాయకులు, కురువ సంఘం నాయకులు, అధికారులు ఎంపీకి పూల బొకె, మొక్కలు ఇచ్చిన శుభాకాంక్షలు తెలిపారు. సీపీఐ కార్యాలయంలో సీపీఐ సీనియర్ నాయకులు కె.జగ న్నాథం, మనోహర్ మాణిక్యం, జిల్లా సహాయకార్యదర్శులు ఎస్ మునెప్ప, ఎస్.లెనిన్‌బాబు, నగర కార్యదర్శి పి.రామ కృష్ణా రెడ్డిలు నూతన సంవత్సరం సందర్భంగా కేక్ కట్‌చేసి శుభాకాంక్షలు తెలియచేసుకున్నారు. వైసీపీ నేతలు జిల్లా అద్యక్షులు ఎస్వీ మోహన్‌రెడ్డి, మహిళా నాయకురాలు ఎస్వీ విజయమనోహరిని కలసి శుభాకాంక్షలు తెలిపారు. సీపీఎం నాయకులు మాజీ ఎమ్మెల్యే గపూర్‌కు పూలమాలలు వేసి శుభాంక్షలు తెలియచేస్తూ నూతన సంవత్సర వేడుకలు నిర్వహించుకున్నారు. కాంగ్రెస్‌పార్టీ కార్యాలయంలో పార్టీ నగర అధ్యక్షులు జిలానీ బాష, జిల్లా యూత్ కాంగ్రెస్ చైర్మెన్ మహేంద్ర నాయుడు, దమోదరం రాదాకృష్ణ, కరూర్ సతీష్, బతుకన్న, బజారన్న కేక్‌కట్ చేసి శుభాకాంక్షలు తెలియ చేసుకున్నారు. ఎస్పీ కార్యాలయంలో అదికారులు డీఐజీ కోయ ప్రవీణ్, ఎస్పీ విక్రాంత్ పాటిల్, ఏఎస్‌పీ హుసేన్ పీరాను కలసి శుభాకాంక్షలతో వేడుకలు జరుపుకున్నారు.

ప్రజా పోరాటాలు నిర్వహిస్తాం : కె. రామాంజనేయులు

విశాలాంధ్ర -డోన్ : కొత్త సంవత్సరంలో ప్రజా సమస్యలపై పోరాటాలు చేస్తామని సీపీఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు కె.రామాంజ నేయులు స్పష్టం చేశారు. గురువారం సీపీఐ వంద సంవత్సరాల ముగింపు నూతన సంవత్సర వేడుకలను సీపీఐ కార్యాలయంలో జిల్లా కార్యదర్శి ఎస్. రంగనాయుడు తో కలిసి నిర్వహించారు. కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా కె.రామాంజ నేయులు, ఎస్.రంగనాయుడులు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం మావోయిస్టులను చర్చల పేరుతో హతమార్చడం సరికాదన్నారు. లొంగిపోతాని చెప్పినప్పటికి అక్రమ అరెస్టులు చేసి భూటకపు ఎంకౌంటర్‌లు చేస్తున్నారన్నారు. పెద్దలకు అడవి సంపద దోచి పెట్టడం కోసమే నక్సల్స్‌ను అంతమోందిస్తురని మండిపడ్డారు. ఇక రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వానికి తానా అంటే తందానా అన్నట్టు వ్యవహారిస్తుందన్నారు. నిత్యం, విద్యార్థుల, యువత, ప్రజల పక్షాన ఉద్యమాలు నిరహిస్తున్న విశాఖ సీపీఐ నాయకులపై రౌడీ షీట్ కేసులు పెట్టడం సరికాదన్నారు. అక్రమ కేసులతో ఉద్యమాలను ఆపలేరన్నారు. అనంతరం డోన్ పట్టణంలోని సీపీఐ శాఖలు గ్రామీణ శాఖల నుంచి ఎద్దుపెంట, రామదుర్గం, మిద్దెపల్లి, తాడురు, చనుగొండ్ల, సీసాంగుంతల, తిమ్మాపురం నాయకులు సీపీఐ కార్యాలయానికి తరలి వచ్చారు. సీపీఐ, ప్రజా సంఘాల నాయకులు శుభాకాంక్షలు తెలియజేశారు. అలాగే ఎస్టీయు, కురువ సంఘం నాయకులు, అగ్రిగోల్డ్ అసోసియేషన్ నాయకులు, రైల్వే యూనియన్ నాయకులు మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కౌన్సిలర్ పి.సుంకయ్య, కె.రాధాకృష్ణ, మోటా రాముడు, మండల కార్యదర్శి నారాయణ, నాయకులు పులిశేఖర్, అబ్బాస్ రామ్మోహన్ తదితరులు పాల్గొన్నారు.

నేడు డయల్ యువర్ కమిషనర్ కార్యక్రమం

విశాలాంధ్ర - కర్నూలు సిటీ: కర్నూలు నగర పరిధిలో ప్రజల సమస్యలను నేరుగా విని పరిష్కరించేందుకు శుక్రవారం డయల్ యువర్ కమిషనర్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు కమిషనర్ పి.విశ్వనాథ్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. శుక్రవారం ఉదయం 09:00 గంటల నుండి 10:00 గంటల వరకు కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని, నగర ప్రజలు తమ కాలనీల్లో స్థానిక సమస్యలను ఫోన్ ద్వారా నేరుగా తెలియజేయవచ్చని సూచించారు. తాగునీటి సమస్యలు, వీధి దీపాల మరమ్మతులు, రహదారుల మరమ్మతులు, పారిశుద్ధ్య సమస్యలు, ఇతర మౌలిక సదుపాయాలకు సంబంధించిన సమస్యలను సత్వరమే పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. ఫోన్ నెంబర్ 08518 - 221847కు కాల్ చేసి తమ సమస్యలకు పరిష్కారం పొందవచ్చని, ప్రజలు ఈ అవకాశం సద్వినియోగం చేసుకోవాలని కమిషనర్ కోరారు.

జిల్లా అభివృద్ధికి కష్టపడి పని చేద్దాం

విశాలాంధ్ర బ్యూరో - కర్నూలు : 2026 నూతన సంవత్సరంలో కర్నూలు జిల్లా అభివృద్ధికి మన మందరం సమిష్టిగా కష్టపడి పని చేద్దామని జిల్లా కలెక్టర్ డా.ఎ.సిరి అధికారులకు పిలుపునిచ్చారు. ఆంగ్ల నూతన సంవత్సర సందర్భాంగా పురస్కరించుకొ గురువారం కలెక్టర్ క్యాంప్ కార్యాలయంలో జాయింట్ కలెక్టర్ నూరుల్ ఖమర్, డిఆర్ఓ సి.వెంకట నారాయణమ్మ, జిల్లా అధికారులు, ఇతర సిబ్బంది జిల్లా కలెక్టర్‌ను మర్యాదపూర్వకంగా కలిసి పూల మొక్కలు అందజేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ అధికారులతో మాట్లాడుతూ జిల్లాను ప్రగతి పథంలో నడిపేందుకు జిల్లా అధికారులంతా కష్టపడి పని చేయాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. రాష్ట్ర ప్రభుత్వ ఆశయాల కనుగుణంగా నూతన సంవత్సరంలో జిల్లా అభివృద్ధికి, సమిష్టిగా నూతనోత్తేజంతో పనిచేద్దామని కలెక్టర్ అన్నారు. జాయింట్ కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో జేసీ నూరుల్ ఖమర్‌ను జిల్లా అధికారులు, రెవెన్యూ శాఖ అధికారులు, సిబ్బంది కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

జిల్లా జడ్జి, డీఐజీలను కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన : ఎస్పీ

విశాలాంధ్ర బ్యూరో - కర్నూలు: జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఎస్పీ స్థాయి నుండి డీఐజీగా గురువారం పదోన్నతి స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా జడ్జి కబర్థిని, కర్నూలు రేంజ్ డిఐజి కోయ ప్రవీణ్‌లను డిఐజి విక్రాంత్ పాటిల్ మర్యాదపూర్వకంగా కలిసి పూల మొక్కలను అందజేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.డీఐజీగా పదోన్నతి స్వీకరించిన విక్రాంత్ పాటిల్‌కి జిల్లా జడ్జి, కర్నూల్ రేంజ్ డిఐజి అభినందనలు తెలిపారు. అనంతరం జిల్లా పోలీసు కార్యాలయంలో విక్రాంత్ పాటిల్‌ని అడిషనల్ ఎస్పీలు, డీఎస్పీలు, సిఐలు, ఆర్‌ఐలు, ఎస్సైలు, ఆర్ఎస్‌ఐలు, డిపిఓ మినిస్టిరియల్ సిబ్బంది, ఇతర శాఖల సిబ్బంది కలసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ముందుగా ఎస్పీ క్యాంపు కార్యాలయంలో డిఐజి విక్రాంత్ పాటిల్, కర్నూలు ఏపీఎస్పీ 2వ బెటాలియన్ కమాండెట్ దీపికా పాటిల్ ఐపిఎస్ కలిసి కుటుంబ సమేతంగా కేక్ కట్‌చేసి స్పెషల్ బ్రాంచ్ సిబ్బందికి, క్యాంపు కార్యాలయంలోని సిబ్బందికి నూతన సంవత్సరం శుభాకాంక్షలు తెలిపారు.

అంబరాన్నంటిన నూతన సంవత్సర వేడుకలు

విశాలాంధ్ర - నందవరం : నూతన 2026 సంవత్సర వేడుకలు అంబరాన్ని అంటాయి. టీడీపీ, వైసీపీ నాయకులకు పూలమాలలు, బొకేలతో ఘనంగా సన్మానిస్తూ వేడు కలకు స్వాగతం పలికారు. మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ మాధవరావు దేశాయ్, జెడ్పీ వైస్ చైర్మన్ పుష్పావతి, రైస్ మిల్ అసోసియేషన్ అధ్యక్షులు నారాయణ రెడ్డి, బిజెపి యువ నాయకులు గురురాజ్ దేశాయ్, పూలచింత సర్పంచ్ బండే గురుస్వామి, మాజీ జెడ్పిటిసి ఈరన్న గౌడ్, సొసైటీ చైర్మన్ గోపాల్, మాజీ డైరెక్టర్ వెంకట రామిరెడ్డి, టిడిపి మండల అధ్యక్షులు కాసిం వలి, వైసిపి కన్వీనర్లు శివారెడ్డి గౌడ్, టిడిపి యువ నాయకులు భార్గవ్ లకు నాయకులు కార్యకర్తలు ఘనంగా సమర్పించారు. నాయకులు మాట్లాడుతూ నూతన సంవత్స రాన్ని ఎంతో సంతోషంగా జరుపుకోవాలని, రాబోయే రోజుల్లో ప్రతి ఒక్కరూ ఆయురారోగ్యాలతో జీవించాలని కోరుతున్నామని తెలిపారు.

నేటి నుండి 8 తేదీ వరకు పాస్ పుస్తకాల పంపిణీ

విశాలాంధ్ర - సి.బెళగల్: రెండో తేదీ, శుక్రవారం నుండి ఎనిమిదో తేదీ వరకు ప్రభుత్వము రైతులకు పాస్ పుస్తకాల పంపిణీ కార్యక్రమం చేపట్టడం జరుగుతుందని ఆ గ్రామాలు పోలకల్, గుండ్రేవుల, బురాన్ దొడ్డి, పలుకుదొడ్డి, ఎం.సోమాపురం గ్రామాలలో పంపిణీ చేయడం జరుగుతుంది కావున ప్రజా ప్రతినిధులు కార్యకర్తలు రైతులు వారి గ్రామాలలోని సంబంధిత సచివాలయం వద్దకు వచ్చి ఈ పాసు బుక్కుల పంపిణీ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని తహసీల్దార్ వెంకటలక్ష్మి తెలిపారు.

డాక్టర్ బీవీ జయనాగేశ్వర్ రెడ్డిని మంత్రిగా చూడాలి

విశాలాంధ్ర - ఎమ్మిగనూరు: ఈ నూతన 2026 ఏడాదిలో ఎమ్మిగనూరు ప్రజల ఆశీస్సులతో సీఎం చంద్రబాబు నాయుడు, రాష్ట్ర మంత్రి నారా లోకేష్ ఆశీర్వాదంతో ఈ ఏడాది కాలంలో మన ఎమ్మిగనూరు ఎమ్మెల్యే అభివృద్ధి ప్రదాత డాక్టర్ బీవీ జయ నాగేశ్వర్ రెడ్డిని మంత్రిగా చూడాలని ఆకాంక్షిస్తూ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన ఆవుల శ్రీనివాసులు ఆకాంక్షించారు.

భారతీయ జనతా పార్టీలో చేరిక

విశాలాంధ్ర - హొళగుంద: హొళగుంద మండలంలో భారతీయ జనతా పార్టీమండల కమిటీ అధ్యక్షురాలు ఇ.సుధా ఆధ్వర్యంలో పార్టీ కండువా కప్పుకొని నేర్నికి పలు కుటుంబాలులు ఆ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా మాజీ మండల అధ్యక్షుడు సింగిల్ విండో డైరెక్టర్ ఏఈఎన్ ప్రసాద్, కాశి విశ్వనాథ్ గౌడ్ మాట్లాడుతూ కేంద్రంలోని నరేంద్ర మోడీ నాయకత్వంలో చేస్తున్న అభివృద్ధిని ఆకర్షితులై ఈరోజు ఎంతోమంది బిజెపి లో చేరడం జరుగుతుందన్నారు. రాష్ట్రంలోనే డబల్ ఇంజన్ సర్కారు నడుస్తుందని రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఆధ్వర్యంలో కూటమి ప్రభుత్వం ముందుకు సాగుతుందన్నారు. మండల జనరల్ సెక్రెటరీ ఉలిగన్న, నిజగుణ శివరాజ్ నేరనికి గ్రామానికి చెందిన విజయ్, చాకలి రామలింగ, మహేశ్వరి, మఠం కోనప్ప, నేనకప్ప, మఠం శేఖర, రాజశేఖర్, పింజారి షేక్షావలి పాల్గొన్నారు.

నూతన సంవత్సర వేడుకల్లో ఎమ్మెల్యే

విశాలాంధ్ర - ఆత్మకూరు టౌన్: 2026 నూతన సంవత్సర వేడుకల్లో ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి పాల్గొని శ్రీశైలం నియోజకవర్గం ప్రజలందరికీ శుభాకాంక్షలు తెలిపారు. పట్టణంలోని టీడీపీ కార్యాలయం నందు జరిగిన నూతన సంవత్సర వేడుకల్లో టిడిపి నాయకులు శ్రేయోభిలాషులు ఘనంగా నిర్వహించారు. ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డికి నూతన శుభాకాంక్షలు టిడిపి నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు యుగంధర్ రెడ్డి, షాబుద్దీన్, షఫీ ఉల్లా తదితరులు పాల్గొన్నారు.

యూటీఎఫ్ క్యాలెండర్ ఆవిష్కరణ

విశాలాంధ్ర - వెలుగోడు: మండలంలోని టీచర్స్ గురువారం యూటీఎఫ్ శాఖ కు చెందిన డైరీ, క్యాలెండర్ లను ముఖ్య అతిధిగా పాల్గొన్న మండల విద్యాశాఖాధికారి బ్రహ్మం నాయక్ ఆవిష్కరణ చేశారు. ఉపాధ్యాయుల సమస్యలను యూటీఎఫ్ శాఖ ప్రభుత్వం దృష్టికి తీసుకొని వెళ్లి సమర్థవంతంగా పరిష్కరిస్తుందని టీచర్స్ నాయకులు అన్నారు. ఈ కార్యక్రమం లో యూనియన్ నాయకులు రఫీ, రామకృష్ణ, నాగస్వామి నాయక్ తదితరులు పాల్గొన్నారు.

ఎస్టీయూ క్యాలెండర్, డైరీ ఆవిష్కరణ

విశాలాంధ్ర - ఆత్మకూరు టౌన్: ఎస్టీయు ఆత్మకూరు డివిజన్ రూపొందించిన 2026 నూతన సంవత్సర క్యాలెండర్, రాష్ట్ర సంఘం రూపొందించిన డైరీ, కాన్సెప్ట్ క్యాలెండర్, జి.ఓ పుస్తకాలను శ్రీశైలం శాసనసభ్యులు బుడ్డా రాజశేఖర రెడ్డి టీడీపీ పార్టీ కార్యాయంలో ఉదయం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఏర్పాటులో ఉపాధ్యాయులు క్రియాశీకంగా పనిచేశారు. ఉపాధ్యాయుల అన్ని సమస్యలు పరిష్కరించుటకు ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. అందరికి ముందస్తు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులు రఫీక్, శివప్రసాద్, విజయ్ కుమార్, మండల కార్యవర్గ సభ్యులు బాలోజి నాయక్, జనార్దన్ యాదవ్, శివశంకర్, వివిధ మండలాల నాయకులు పాల్గొన్నారు.

ప్రిన్సిపాల్‌కు ప్రతిష్టాత్మక నోబెల్ వరల్డ్ రికార్డు అవార్డు ప్రధానం

విశాలాంధ్ర - కర్నూలు ఎడ్యుకేషన్: ప్రిన్సిపల్‌కు ప్రతిష్టాత్మక నోబెల్ వరల్డ్ రికార్డు అవార్డు ప్రధానం చేయబడింది. వొకేషనల్ కళాశాల ప్రిన్సిపల్‌కు ప్రతిష్టాత్మక నోబెల్ వరల్డ్ రికార్డు అవార్డు, ఉద్యోగావకాశాల కల్పన, పర్యావరణ పరిరక్షణకు సంబంధించిన గ్రీన్ మిషన్ కార్యక్రమాలు, సామాజిక సేవలు, అంతర్జాతీయ విజ్ఞాన మార్పిడి వంటి విభిన్న రంగాలను సమన్వయం చేస్తూ నిర్వహించిన జాతీయ స్థాయి యువ నాయకత్వ కార్యక్రమం లార్జెస్ట్ నేషనల్ యూత్ లీడర్ షిప్ ఇన్సిట్యూట్‌లో విశేషమైన సేవలు అందించినందుకుగాను కర్నూలు బి.క్యాంప్ ప్రభుత్వ వొకేషనల్ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎస్.నాగస్వామి నాయక్‌కి ప్రతిష్టాత్మకమైన నోబెల్ వరల్డ్ రికార్డు అవార్డు ప్రదానం చేయబడింది. ఈ అవార్డును ప్రాంతీయ అధికారి, జిల్లా వృత్తి విద్యా అధికారి సురేష్ బాబు కర్నూలు పార్లమెంట్ సభ్యులు నాగరాజు, పాణ్యం పార్లమెంట్ సభ్యులు శభరీ, పాణ్యం శాసనసభ్యులు గౌరు చరితచే డాక్టర్ ఎస్.నాగస్వామి నాయక్ స్వీకరించారు. ఈ విశిష్ట గౌరవం లభించిన సందర్భంగా కళాశాలకి చెందిన బోధన (టీచింగ్), బోధనేతర సిబ్బంది అందరూ ప్రిన్సిపల్‌ని హృదయపూర్వకంగా అభినందించారు.

కార్మికుల అభ్యున్నతికి అత్యంత ప్రాధాన్యత

విశాలాంధ్ర -కర్నూలు సిటీ : నగరపాలక సంస్థలో పనిచేస్తున్న కార్మికుల అభ్యున్నతికి అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నట్లు నగరపాలక సంస్థ కమిషనర్ పి.విశ్వనాథ్ తెలిపారు. గురువారం నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని తన నివాస కార్యాలయంలో కార్మికులకు మిఠాయి బాక్సులు అందజేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. అంతకన్నా ముందు కమిషనర్ తన సతీమణి పి.చంద్రకళతో కలిసి కార్మికులకు అల్పాహారం వడ్డించారు.ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ప్రజారోగ్యం, ప్రాథమిక మానవ అవసరాలను సమర్థవంతంగా తీర్చడంలో కార్మికుల పాత్ర అమూల్యమైనదని పేర్కొన్నారు. అందుకే వారి సంక్షేమానికి నగరపాలక సంస్థ ఎప్పుడూ వెనకాడలేదన్నారు. కార్మికులకు వేతనాలు, కిట్లు వంటి సదుపాయాలు సకాలంలో అందేలా ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నామని తెలిపారు. నూతన సంవత్సర వేడుకలను కార్మికులతో కలిసి జరుపుకోవడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. భవిష్యత్తులో కూడా కార్మికుల అభ్యున్నతికి చట్టపరిధిలో సాధ్యమైన అన్ని సౌకర్యాలు ఎటువంటి జాప్యం లేకుండా కల్పించేందుకు కృషి చేస్తామని భరోసా ఇచ్చారు.అదేవిధంగా తహశీల్దార్ రవికుమార్, అదనపు కమిషనర్ ఆర్.జి.వి.కృష్ణ, డిప్యూటీ కమిషనర్ సతీష్ కుమార్ రెడ్డి, మేనేజర్ ఎన్.చిన్నరాముడు, కార్యదర్శి నాగరాజు, డిసిపి వెంకటరమణ, ప్రజారోగ్య అధికారి డాక్టర్ నాగశివ ప్రసాద్, ఇంచార్జి ఎస్.ఈ. శేషసాయి, అకౌంట్స్ ఆఫీసర్ మురళి, ఎగ్జామినర్ సుబ్రహ్మణ్యం, ఆర్ఓలు జునైద్, ఇశ్రాయేలు, డిప్యూటీ తహశీల్దార్ ధనుంజయ, సూపరింటెండెంట్లు సుబ్బన్న, రామకృష్ణ, మంజూర్ బాష, వివిధ శాఖల అధికారులు, కార్పొరేటర్లు కమిషనర్‌కి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

ఈ నెల 18న ఖమ్మంలో భారీ బహిరంగ సభ

విశాలాంధ్ర - ఆస్పరి : భారత కమ్యూనిస్టు పార్టీ వందేళ్ల చరిత్రాత్మక శతజయంతి ఉత్సవాల సందర్భంగా ఈ నెల 18వ తేదీన తెలంగాణ రాష్ట్రం ఖమ్మం పట్టణంలో నిర్వహించనున్న భారీ బహిరంగ సభను జయప్రదం చేయాలని ఏపీ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు నాగేంద్రయ్య, సిపిఐ మండల కార్యదర్శి విరూపాక్షి పిలుపునిచ్చారు. గురువారం మండల పరిధిలోనే యాటకల్లు గ్రామంలో సిపిఐ జెండాను ఏపీ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు నాగేంద్రయ్య ఎగురవేశారు. ఈ సందర్భంగా నాగేంద్రయ్య, విరూపాక్షి మాట్లాడుతూ 1925 డిసెంబర్ 26న సీపీఐ కాన్పూర్‌లో ఆవిర్భవించిందని, 2025 డిసెంబర్ 26 నాటికి 101 సంవత్సరాలు పూర్తి చేసుకుని శతజయంతి ఉత్సవాలు జరుపుకుంటోందని తెలిపారు. నాటి నుండి నేటి వరకు దేశ సమైక్యత, సమగ్రత, ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం సిపిఐ అగ్రభాగంలో నిలిచి పోరాటాలు చేస్తోందన్నారు. దేశ స్వాతంత్ర్య ఉద్యమంలో బ్రిటిష్ సామ్రాజ్యవాద పాలకుల నిర్బంధాలు, నిషేధాలు, అరెస్టులు, జైళ్లు, తుపాకీ తూటాలు, ఉరికంబాలను లెక్కచేయకుండా సిపిఐ నాయకులు, కార్యకర్తలు పోరాడారని గుర్తు చేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం సిపిఐ గ్రామ కార్యదర్శి వీరాచారి అధ్యక్షతన జరిగింది. సిపిఐ నాయకులు రాజశేఖర్, ఆంజనేయులు, రాముడు, సుధాకర్, ఈరన్న, వీరేష్, సురేంద్ర, ఏఐవైఎఫ్ నాయకులు చంద్రశేఖర్, రామాంజినీ తదితరులు పాల్గొన్నారు.

మిల్క్ డైరీ ప్రొప్రైటర్ భీమన్నను సన్మానించిన డైరీ యూత్

విశాలాంధ్ర - నందవరం: నందవరం మిల్క్ డైరీ ప్రొప్రైటర్ భీమన్నకు డైరీ యూత్ సభ్యులు ఘనంగా సన్మానించారు. గురువారం నూతన సంవత్సర వేడుక సందర్భంగా పూలమాలలు, శాలువతో ఆయనను సన్మానించి, అనంతరం కేకు కట్ చేసారు. ఈ సందర్భంగా డైరీ యూత్ సభ్యులు మాట్లాడుతూ మంచి మనసున్న వ్యక్తి ప్రొప్రైటర్ భీమన్న అని, సంవత్సరాలుగా ఆయన స్థాపించిన డైరీ ద్వారా చాలా కుటుంబాలు ఉపాధిని పొందుతున్నామన్నారు. చాలా మంది నిరుద్యోగులకు ఉపాధి కల్పిస్తూ ఆర్థిక భరోసా ఇచ్చారని, విధి నిర్వహణ సమయంలో మేము ప్రమాదాలకు గురై నష్టాలు సంభవించిన సమయాలలో మీకు నేనున్నాంటు ఆనందంగా నష్టాన్ని భరిస్తూ పలకరించే వ్యక్తి అని అన్నారు. ఆయన జీవితాంతం ఆయురారోగ్యాలతో ఉండాలని కోరారు. భీమన్న మాట్లాడుతూ గత 18 సంవత్సరాల క్రితం గ్రామంలో మిల్క్ డైరీ ప్రారంభించామని, యువత సహాయంతో తమ డైరీ సంవత్సరాలుగా విజయవంతంగా కొనసాగుతుందన్నారు. తక్కువ ధరలకు పాల ఉత్పత్తులను అందిస్తూ ప్రజల ఆదరణ పొందామన్నారు. యువత సహాయం, ప్రజల ఆదరణతో రాబోయే కాలంలో కూడా డైరీని విజయవంతంగా నిర్వహిస్తూ యువతకు ఉపాధి అవకాశాలు కల్పిస్తామని భరోసా ఇచ్చారు.

కొత్త సంవత్సరాన్ని ఘనంగా స్వాగతించిన ప్రజలు

విశాలాంధ్ర - హొళగుంద: జనవరి 1, 2026 వా కొత్త సంవత్సరాన్ని ప్రజలు మధ్య రాత్రి 12 గంటలకు స్థానిక బస్టాండులో భారీగా టపాకులు పేల్చుతూ, కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేసి ఘనంగా స్వాగతించారు. ఉదయం ఆయా దేవాలయాలకు వెళ్లి పూజలు నిర్వహించి పూజారులతో తీర్థ ప్రసాదాలను తీసుకున్నారు భక్తులతో ఆలయాలు కిటకిటలాడాయి. క్రైస్తవ సోదరులు చర్చిల్లో ప్రత్యేక ప్రార్థనలు చేశారు. కూటమి నాయకులు ఆలూరుకు తరలి వెళ్లి ఆలూరు నియోజకవర్గం టిడిపి ఇన్చార్జ్ వైకుంఠం జ్యోతి, రాష్ట్ర టిడిపి ఆర్గనైజింగ్ కార్యదర్శి వైకుంఠం ప్రసాద్కు పూలహారాలు వేసి శాలువా కప్పి స్వీట్లు తినిపించి కొత్త సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. గుంటకల్ ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం, వారి సోదరులకు టిడిపి నాయకులు, జయరాం అభిమానులు కొత్త సంవత్సరం శుభాకాంక్షలు తెలిపారు. బిజెపి నాయకుడు గుమ్మనూరు నారాయణ, గుమ్మనూరు కమలమ్మకు బిజెపి కార్యకర్తలు నాయకులు శాలువా కప్పి పూల హారాలు వేసి కొత్త సంవత్సరం అభినందనలు తెలిపారు. ఆలూరు ఎమ్మెల్యే బి.విరుపాక్షి హైదరాబాద్ ఆస్పత్రిలో ఉన్నా కూడా వైకాపా నాయకులు, పార్టీ శ్రేణులు ఫోన్ ద్వారా నూతన సంవత్సరం అభినందనలు తెలిపారు. ఆయా పార్టీల మండల కన్వీనర్లు పార్టీ నాయకులకు, కార్యకర్తలకు నూతన సంవత్సరం శుభాకాంక్షలు తెలిపారు. కేకుల కొనుగోలుతో బేకరీలు కొనుగోలుదారులతో కిటకిటలాడాయి. చిన్నారులు మేము సైతం అంటూ తమ స్నేహితులకు చాక్లెట్లు, స్వీట్లు పంచి, గ్రీటింగ్ కార్డులను ఇచ్చి నూతన సంవత్సరం వేడుకలను ఘనంగా నిర్వహించారు. ప్రభుత్వ కార్యాలయాలు అధికారులు తమ ఉన్నతాధికారులకు నూతన సంవత్సరం అభినందనలు తెలిపారు.

నూతన సంవత్సరం సందర్భంగా క్యాలెండర్ ఆవిష్కరణ

విశాలాంధ్ర -ఆలూరు : మండల కేంద్రంలో నూతన సంవత్సరాన్ని పురస్క రించుకొని శ్రీశ్రీశ్రీ మారెమ్మ కూరగాయల మార్కెట్ ఆధ్వర్యంలో క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథు లుగా ఆలూరు టీడీపీ ఇంచార్జీ వైకుంఠం జ్యోతి, టీడీపీ రాష్ట్ర కార్య నిర్వాహక కార్యదర్శి వైకుంఠం ప్రసాద్ హాజరై క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వైకుంఠం జ్యోతి మాట్లాడుతూ, ఆస్పరి ప్రాంతం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలంటే వ్యాపారులు, ప్రజలు ఐక్యంగా ముందుకు సాగాలన్నారు. మార్కెట్ ఆధ్వర్యంలో ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమని తెలిపారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ప్రజలకు మరింత మెరుగైన పాలన అందించడమే లక్ష్యంగా పని చేస్తుందని అన్నారు. వైకుంఠం ప్రసాద్ మాట్లాడుతూ, స్థానిక వ్యాపారులు, రైతులకు ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలను పూర్తిస్థాయిలో అందేలా పార్టీ నాయకులు కృషి చేస్తారని తెలిపారు. ఆస్పరి కూరగాయల మార్కెట్ అభివృద్ధికి అవసరమైన అన్ని విధాలా సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఆస్పరి మాజీ సర్పంచ్ రామలింగప్ప యాదవ్, మాజీ టీడీపీ ఎస్సీ సెల్ జిల్లా కార్యదర్శి సంజప్ప, మాజీ ఉప సర్పంచ్ ఆంజనేయ, టీడీపీ యువ నాయకులు రంగనాథ్ యాదవ్, మాజీ గ్రామ కమిటీ అధ్యక్షులు ఈశ్వర్, తెలుగు యువత ఉరుకుందు, మంగళి రవి తదితరులు పాల్గొన్నారు. వారు నూతన సంవత్సరం సందర్భంగా ప్రజలకు శుభాకాంక్షలు తెలియజేస్తూ, ఆస్పరి గ్రామం అన్ని రంగాల్లో ముందుకు సాగాలని ఆకాంక్షించారు.